మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి పెబ్బేరులోని ధర్మశాస్త్ర అయ్యప్పస్వామి ఆలయాన్ని సోమవారం దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు.
–పెబ్బేరు, జనవరి 16

కనుల పండువగా రథోత్సవం

రథోత్సవంలో పాల్గొన్న భక్తులు

రాజోళి, జనవరి 16: మండలంలోని మాన్‌దొడ్డి గ్రామంలో వెలిసిన స్వయంభూ లక్ష్మీమాధవ స్వామి రథోత్సవం సోమవారం వైభవంగా నిర్వహించారు. ఉత్సవాల్లో భాగంగా స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి కల్యాణం జరిపించారు. రథోత్సవంలో భక్తులు అధికసంఖ్యలో పాల్గొని స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు.

క్రీడలతో మానసికోల్లాసం

- మున్సిపల్ చైర్మన్ గట్టుయాదవ్

తాడిపత్రి టీంకు షీల్డ్,నగదును అందజేస్తున్న మున్సిపల్ చైర్మన్ గట్టుయాదవ్

వనపర్తి, జనవరి 16 : క్రీడలతో మానసికోల్లాసం కలుగుతుందని మున్సిపల్ చైర్మన్ గట్టుయాదవ్ పేర్కొన్నారు. మంగళవారం పట్టణంలోని 6వవార్డు మెట్టుపల్లిలో శివాజీ యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ విజేతలకు 6వవార్డు కౌన్సిలర్ కంచె రవితో మున్సిపల్ చైర్మన్ బహుమతులను అందజేశారు. అనంతరం విజేత తాడిపత్రి టీంకు షీల్డ్‌తోపాటు రూ. 20 వేల నగదును అందజేశారు. రెండో స్థానంలో నిలిచిన చింతకుంట గ్రామ క్రికెట్ టీం సభ్యులకు షీల్డ్‌తోపాటు,రూ.10 వేల నగదును కౌన్సిలర్ కంచెరవి, ప్రేమ్‌నాథ్‌రెడ్డిలతో కలిసి మున్సిపల్ చైర్మన్ అందజేశారు. కార్యక్రమంలో వెంకటస్వామి, రాములు, శంకర్‌నాయక్, శాంతయ్య. జనా ర్దన్ స్వామి, శేఖర్, రాఘవేంద్ర, మధు, రఘు, బాలు, మోహన్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

క్రీడలపై ఆసక్తి పెంచుకోవాలి

పాన్‌గల్, జనవరి 16 : యువత క్రీడలపై ఆసక్తిని పెంచుకోవాలని సంఘసేవకుడు చిన్న నర్సింహ, మాజీ జెడ్పీటీసీ రవి అన్నారు. సంక్రాంతి పండుగ సందర్భంగా మండలంలోని కేతేపల్లి గ్రామంలో ఓపెన్ టూ ఆల్ జాతీయస్థాయి మహిళల వాలీబాల్ టోర్నమెంట్ నిర్వహించగా విజేతలకు వారు బహుమతులు అందజేశారు. ప్రథమ బహుమతి బీహెచ్ఈఎల్ టీం కైవసం చేసుకోగా రూ.20వేలు, ద్వితీయ బహుమతి హకీంపేట్ టీంకు రూ.15వేలు, తృతీయ బహుమతి నల్గొండ టీంకు రూ.10వేలు, నాలుగోస్థానంలో నిలిచిన బాలానగర్ టీంకు రూ.5వేల నగదు బహుమతులు, షీల్డ్‌ను అందజేశారు. సంఘసేవకుడు చిన్న నర్సింహ సొంతఖర్చులతో బహుమతులు అందజేశారు.

ఉచిత మెగా ప్లాస్టిక్ సర్జరీ క్యాంపు

వనపర్తి, జనవరి 16 : పరావస్తు క్రియేటివ్ ఫౌండేషన్, రామ్ కీ ఫౌండేషన్, గ్రీన్స్ లాండ్స్‌ఆఫ్ లయన్స్ క్లబ్ సంయుక్త ఆధ్వర్యంలో ఈనెల 22 నుంచి ఉచిత మెగా ప్లాస్టిక్ సర్జరీ క్యాంప్ నిర్వహిస్తున్నట్లు కో ఆర్డినేటర్ భాస్కర్‌సాగర్ మంగళవారం ప్రకటనలో తెలిపారు. గ్రహణంతో మొర్రి, కాలిన గాయాలతో అవయవాల వంకరను సరిచేయడం, జన్యుపర లోపంతో శరీరంపై వెంట్రుకల పెరుగుదల నివారణకు ఉచిత ప్లాస్టిక్ సర్జరీ క్యాంప్‌లో శ్రస్త చికిత్స చేస్తామన్నారు. క్యాంప్ జనవరి 22నుంచి ఫిబ్రవరి 5 తేదీ వరకు 15రోజుల పాటు నిర్వహించనున్నారు. ఈ మెగా ఉచిత ప్లాస్టిక్ సర్జరీ క్యాంప్‌లో అమెరికాకు చెందిన వైద్య బృందంతో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వివరాలకు 781607 9234, 98482416 40,9542433427 నెంబర్లను సంప్రదించాలని సూచించారు.

ఈశ్వర్‌కుమార్‌కు నివాళి

ఈశ్వర్‌కుమార్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న జెడ్పీవైస్ చైర్మన్

కొత్తకోట, జనవరి 16 : మండలంలోని పాలెం గ్రామానికి చెందిన మోహన్‌కు మార్ అన్న ఈశ్వర్ కుమార్ 16వ వర్ధంతి సందర్భంగా మంగళవారం జెడ్పీవైస్ చైర్మన్ వామన్‌గౌడ్ ఆయన చిత్రపటం వద్ద నివాళులర్పించారు. కార్యక్రమంలో విష్ణువర్ధన్‌రెడ్డి, మహేశ్, షకీల్ తదితరులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

PLOT FOR SALE

★శ్రీరామ కాలనీ, క్రిష్టియన్‌పల్లిలో 244 గజాల E/P, 33 ఫీట్ల రోడ్డు ఉన్న 1 ప్లాటు మరియు ఆదర్శనగర్ కాలనీ, క్రిష్టియన్‌పల్లిలో 200 గజాల W/P, 2 ప్లాట్లు 30 ఫీట్ల రోడ్డుకు కలవు సంప్ర॥
9010200425, 9490054541
NT- MBNR

★మహబూబ్‌నగర్ to నాగర్‌కర్నూల్ హైవే ఫేసింగ్ 300 ఎకరాల డిటిసిపి అప్రూవల్ లేఔట్‌లో 99 నెలల EMI ఫెసిలిటీ కలదు. Marketing Executives కావలెను. Cont: 9133399095
NT- 320376

ప్రకటన
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777794

గొబ్బియల్లో.. గొబ్బియల్లో

- ఘనంగా సంక్రాంతి సంబురాలు

గద్వాలటౌన్, జనవరి 16 : పల్లెల్లో, పట్టణంలో సంక్రాంతి సంబురాలను జిల్లా ప్రజలు ఘనంగా నిర్వహించుకున్నారు. మూడురోజుల పాటు మహిళలు, చిన్నారులు తెల్లవారుజాము నుంచే ఇండ్ల ముందు రంగవల్లులను తీర్చిదిద్ది కొత్త కాంతులను తీసుకొచ్చారు. మంగళవారం కనుమ పండుగను ఘనంగా జరుపుకొన్నారు. పట్టణంలో, గ్రామాల్లో ఏ వీధి చూసినా రంగు రంగుల ముగ్గులు దర్శనమిచ్చాయి. ఇంటి ముంగిళ్లలో గొబ్బెమ్మలను పెట్టి వాటిపై పూలు, రేగు పళ్లు చల్లి పూజలు నిర్వహించారు.

ముగ్గుల పోటీలు..

మున్సిపాలిటీలోని పలు వార్డుల్లో సంక్రాంతిని పురస్కరించుకుని ముగ్గుల పోటీలు నిర్వహించారు. 24వ వార్డులో నిర్వహించిన పోటీలకు మున్సిపల్ చైర్మన్ ముఖ్యఅతిథిగా హాజరై పోటీలను తిలకించారు. అనంతరం విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు.

వనపర్తి మండలంలో..

వనపర్తి, జనవరి 16 : పల్లె, పట్టణాల్లో సోమ, మంగళవారాల్లో సంక్రాంతి పండుగ ఘనంగా నిర్వహించుకున్నారు. మహిళలు ఇంటి ముంగిట్లో రంగు రంగుల ముగ్గులను వేసి గొబ్బెమ్మలను పెట్టారు. చిన్నారులు గాలిపటాలను ఎగురవేశారు. చిట్యాల, రాజపేట, పెద్దగూడెం, కడుకుంట్ల, అచ్యుతాపురం, అంకూర్, వెంకటాపురం, సవాయిగూడెం, గ్రామాల్లో సాయంత్రం ఎడ్ల బండ్లు, ట్రాక్టర్లను సుందరంగా అలంకరించి వీధుల్లో ఊరేగించారు. అదేవిధంగా అచ్యుతాపురం గ్రామంలో బాలాజీ పొదుపు సంఘం, సాయిగణేశ్ కేబుల్ టీవీల ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలను నిర్వహించారు. విజేతలకు సర్పంచ్ శారదాఆశన్న నాయుడు బహుమతులను అందజేశారు. చిమనగుంటపల్లి, పెద్దగూడెం గ్రా మాల్లోని శివారులోని లక్ష్మీనర్సింహ్మస్వామి, సీతారాముల ఆలయాల్లో గోదాదేవి కల్యాణం ఘనంగా నిర్వహించారు.

ఘనంగా ముగ్గుల పోటీలు

మల్దకల్, జనవరి 16 : మండలంలోని మేకలసోంపల్లిలో సంక్రాంతి పండుగ సందర్భంగా సర్పంచ్ సత్యమ్మ ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీ కార్యాలయంలో ముగ్గుల పోటీలను నిర్వహించారు. పోటీలకు ముఖ్య అతిథులుగా జెడ్పీటీసీ ప్రభాకర్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ రమేష్‌రెడ్డి హాజరై విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. ప్రథమ విజేత అనితకు సర్పంచ్ సత్యమ్మ రూ. 5016 అందజేయగా, ద్వితీయ విజేత పుష్పలతకు మాజీ ఎంపీటీసీ సతీమణి రాధమ్మ రూ.3,016 నగదును అందజేశారు. మూడో విజేత స్రవంతికి అబ్బాస్ రూ.2016 నగదును అందజేశారు. కార్యక్రమంలో మాజీ కోష్టన్ సభ్యుడు అహ్మద్, వెంకటేశ్వర్‌రెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, శివ, మహిళలు పాల్గొన్నారు.

మల్దకల్ మండలంలో..

మల్దకల్, జనవరి 16 : మండలకేంద్రంతో పాటు వివిధ గ్రామాల్లో సంక్రాంతి పండుగను మూడురోజులపాటు ప్రజలు సంతోషాలతో నిర్వహించుకున్నారు. మహిళలు ఇండ్ల ఎదుట రంగులు వేసి ప్రత్యేకంగా రంగులు అద్ది ఆనందంతో గడిపారు.

ధరూర్ మండలంలో..

ధరూరు, జనవరి 16 : సంక్రాంత్రి పండుగ సందర్భంగా మండలంలో ప్రతి ఇంటి ముంగిట మహిళలు రంగురంగుల ముగ్గులతో వేస్తూ, చిన్నారులు గాలిపటాలు ఎగరేస్తూ ఉత్సాహంగా గడిపారు. ఆయా గ్రామాల్లో యువతులకు ముగ్గుల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. మండలంలోని పెద్దపాడులో ముగ్గుల పోటీలు నిర్వహించి విజేతలకు ఎంపీపీ నజుమున్నీసాబేగం బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో మాజీ మార్కెట్ చైర్‌పర్సన్ బండ్ల లక్ష్మీదేవమ్మ, చింతరేవుల సురేశ్, చిన్నపాడు ఆంజనేయులు, రాములు, గోపాల్ పాల్గొన్నారు.

చిన్నంబావి మండలంలో..

చిన్నంబావి, జనవరి 16 : సంక్రాంతి పండుగను పురస్కరించుకొని మంగళవారం కనుమ వేడుకలను మండల కేంద్రంలోపాటు మండలంలోని అన్ని గ్రామాల్లో ఘనంగా నిర్వహించుకున్నారు. గ్రామాల్లోని ఆలయాలు భక్తులు సందడితో ఆలయాలు కిటకిటలాడాయి. అదేవిధంగా గ్రామాల్లో మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులను అందజేశారు.

విజేతలకు బహుమతి ప్రదానం

కొత్తకోట, జనవరి 16 : మండలంలోని రాయినిపేట గ్రామంలో నిర్వహించిన ముగ్గుల పోటీల విజేతలకు ఎమ్మెల్యే సతీమణి కవిత బహుమతి ప్రదానం చేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీ రాధ, వెంకట్‌రమణ, సురేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఖిల్లాఘణపురం మండలంలో..

ఖిల్లాఘణపురం, జనవరి 16 : మండల కేంద్రంతోపాటు మండలంలోని అన్ని గ్రామాల్లో సంక్రాంతి పండుగను పురస్కరించుకొని సంక్రాంతి వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు. మహిళలు ఇండ్లకు శుభ్రపర్చుకొని నూతన వస్త్రాలు ధరించి కుటుంబ సభ్యులతో కలిసి ఆలయాలకు వెళ్లి పూజలు చేశారు. అదేవిధంగా గ్రామాల్లో ఎడ్ల బండ్లు, ట్రాక్టర్లను ఆలయాల చుట్టూ తిప్పి పూజలు చేశారు.

పెద్ద మందడి మండలంలో..

పెద్దమందడి, జనవరి 16 : మండలకేంద్రంతోపాటు వివిధ గ్రామాల్లో సంక్రాంతి పండుగను ఘనంగా నిర్వహించారు. మహిళలు తమ ఇంటి ముందు రంగురంగుల ముగ్గులు వేసి చక్కగా అలంకరించుకున్నారు. సోమవారం గ్రామాల్లోని ఆలయాల చుట్టూ ఎడ్ల బండ్లు, ఆటోలు, ట్రాక్టర్లతో ప్రదక్షణలు చేసి ప్రత్యేక పూజలు చేశారు.

అచ్యుతాపురంలో ముగ్గులు వేస్తున్న మహిళలు

జోగుళాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని 24వవార్డులో తీర్చిదిద్దిన రంగవల్లులు

పాన్‌గల్ మండలంలో..

పాన్‌గల్, జనవరి16 : సంక్రాంతి పండుగను పురస్కరించుకొని కనుమ వేడుకలను ప్రజలు ఘనంగా నిర్వహించుకున్నారు. వేకువ జామున మహిళలు తమ వాకిళ్లు శుభ్రపర్చుకొని రంగురంగుల ముగ్గులు వేసి వాటి మధ్య గొబ్బెమ్మలు పెట్టారు. అదేవిధంగా మండలకేంద్రంతోపాటు కేతేపల్లి, రేమద్దుల, దావత్కాన్‌పల్లి, జమ్మాపూర్, మాందాపూర్, బుసిరెడ్డిపల్లి తదతర గ్రామాల్లో నిర్వాహకులు క్రికెట్, వాలీబాల్, ఖోఖో పోటీలు నిర్వహించారు.

గోపాల్‌పేట మండలంలో..

గోపాల్‌పేట, జనవరి 16 : గోపాల్‌పేట, రేవల్లి, ఏదుల మండలాల్లో సంక్రాంతి పండుగ సంబురాలను మూడురోజులపాటు ఆయా గ్రామాల ప్రజలు ఆనందోత్సవాలతో నిర్వహించుకున్నారు. పండుగ సందర్భంగా ఆలయాల్లో పూజలు, క్రికెట్ పోటీలు, బోనాలు, ఎడ్ల బండ్ల ప్రదర్శన నిర్వహించారు. ఎంపీపీ అడ్డాకుల సంధ్య, బంకల సేనాపతి, జెడ్పీటీసీ మంద భార్గవి, బోర్ల భీమయ్య, సింగిల్ విండో చైర్మన్ రఘు యాదవ్ ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు.

వడ్డేపల్లిలో..

వడ్డేపల్లి, జనవరి 16: మండల ప్రజలు సంక్రాంతి సంబురాలు ఘనంగా జరపుకొన్నారు. ఈ సందర్భంగా మహిళలు ఇండ్ల ముందు ముగ్గులు వేసి గొబ్బెమ్మలతో అలంకరించారు. సంక్రాంతి పండుగను పురస్కరించుకొని ముగ్గులు, వివిధ క్రీడా పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులను అందజేశారు.

అయిజ మండలంలో..

అయిజ, జనవరి 16 : పట్టణంతోపాటు మండలంలోని వివిధ గ్రామాల్లో సంక్రాంతి పండుగను ఘనంగా జరుపుకొన్నారు. ప్రతి ఇంటి ముంగిట రంగు రంగుల ముగ్గులు వేసి, గొబ్బెమ్మలతో అలంకరించారు. పిండి వంటలు చేసి గ్రామ దేవతలకు నైవేద్యం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు.

విజేతలకు బహుమతులు ప్రదానం

అయిజ రూరల్ ,జనవరి16 : సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని మండలంలోని సంకాపురం, ఈడిగోనిపల్లి, యాపదిన్నె, ఎక్లాస్‌పురం, చిన్నతాండ్రపాడు గ్రామాల్లో నిర్వహించిన వివిధ పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో సంకాపురం సర్పంచ్ సుజాత , ఉప సర్పంచ్ ఈశ్వర్, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

ఎర్రవల్లి మండలంలో..

ఎర్రవల్లి చౌరస్తా, జనవరి 16: ఎర్రవల్లి మండలంలోని అన్ని గ్రామాల్లో సంక్రాంతి సంబురాలు ఘనంగా జరుపుకొన్నారు. మహిళలు ఉదయాన్నే ఇంటి ముంగిట రంగు రంగుల ముగ్గులు వేసి గొబ్బెమ్మలతో అలంకరించారు. అనంతరం పిండివంటలు చేసి దేవుడికి నైవేద్యం సమర్పించారు. ఆయా గ్రామాల్లో వివిధ పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతలు అందజేశారు.

ఆత్మకూరు మండలంలో..

ఆత్మకూరు, జనవరి 16 : సంక్రాంతి సందర్భంగా పట్టణ సమీపంలోని మల్లాపురం ఆంజనేయస్వామి ఆలయంలో భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. స్వామివారిని ప్రత్యేకంగా వెన్నతో అలంకరించి ధర్మకర్తలు ప్రత్యేక పూజలు చేశారు. సంక్రాంతిని పురస్కరించుకొని మండలంలోని పల్లెలన్నీ పండుగ సంబురాలతో వెల్లివిరిశాయి. మహిళలు ప్రతి ముంగిట్లో రంగురంగుల ముగ్గులు వేసి గొబ్బెమ్మలతో అలంకరించి పూజలు చేశారు. సెలవు దినాలు కావడంతో పట్టణంలోని షిరిడీ సాయి బాబా మందిరం భక్తులతో కిటకిటలాడింది.

కొత్తకోట మండలంలో..

కొత్తకోట, జనవరి 16 : పట్టణంతోపాటు మండలంలోని వివిధ గ్రామాల్లో మకర, కనుక పండుగను ఘనంగా నిర్వహించుకున్నారు. మండలంలోని వివిధ గ్రామాల్లో కాడెద్దులను ముస్తాబు చేసి ఎడ్ల బండికి కట్టుకొని ఊరేగింపు చేశారు.

ఓటరు జాబితాలో తప్పల్లేకుండా నమోదు చేయాలి

- కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

వనపర్తి, జనవరి 16 : కొత్తగా నమోదు చేసుకున్న, మార్పిడి చేసుకున్న ఓటరు జాబితాలో తప్పుల్లేకుండా పకడ్బందీగా నమోదు చేయాలని కలెక్టర్ తేజస్‌నందలాల్ పవార్ ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్‌లో అదనపు కలెక్టర్లు, ఆర్డీవో, తాసీల్దార్లతో ఓటరు జాబితాలో తప్పులు లేకుండా రూపొందించడంపై కలెక్టర్ వీసీ ద్వారా సూచనలు చేశారు. జనవరి, 1, 2024 నాటికి 18ఏండ్లు నిండిన వారు ఇప్పటికే ఫారం 6 ద్వారా దరఖాస్తు చేసుకున్నారని ఆ దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి ఓటరు జాబితాలో పేరు నమోదుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఓటరు నమోదు ప్రక్రియ త్వరగా పూర్తి కానందున ఓటర్లు ఎక్కువ సార్లు దరఖాస్తు చేసుకుంటారని, అందువల్ల ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించాలని సూచించారు. ఎట్టి పరిస్థితిలో డబుల్ ఎంట్రీ ఉండటానికి వీలు లేదన్నారు. బీఎల్‌వోలు సక్రమంగా పనిచేస్తున్నారా లేదా అనేది సూపర్‌వైజర్లు పర్యవేక్షణ చేయాలన్నారు. విధుల్లో నిర్లక్ష్యం చేస్తే చర్యలు కఠినంగా ఉంటాయని హెచ్చరించారు. చనిపోయిన, ఇతర ప్రాంతాలకు వలస వెళ్లిన వారి పేర్ల జాబితా చేసుకొని సరైన ఆధారాలు , నిబంధనల ప్రకారం జాబితా నుంచి తొలిగింపు ప్రక్రియ చేపట్టాలని సూచించారు. జనవరి 20,21వ తేదీన రెండు రోజులు జిల్లాలో ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమం నిర్వహిస్తారని, ప్రత్యేక ఓటరు నమోదు దినోత్సవంపై గ్రామాల్లో పెద్ద ఎత్తున టామ్ టామ్ చేయించి అందరికీ అవగాహన కల్పించాలన్నారు. ముఖ్యంగా దివ్యాంగులు, ట్రాన్స్ జెండర్లు ఏఒక్కరూ మిగిలిపోకుండా నమోదు చేయించాలన్నారు. జాబితాలో ఉన్న పీడబ్ల్యూడీ 80ఏండ్లు పైబడిన వారి పేర్లను ముసాయిదా ఓటరు జాబితాలో మార్కింగ్ చేయాలని తెలిపారు. జనవరి 25 రోజున జాతీయ ఓటరు దినోత్సవం నిర్వహణపై ఇప్పటికే సర్క్యులర్ జారీ చేశామని, మండల కేంద్రాల్లో జాతీయ ఓటర్ల దినోత్సవం నిర్వహించాలని ఆదేశించారు.



వీసీ ద్వారా అధికారులకు ఆదేశాలు జారీ చేస్తున్న కలెక్టర్

మలిదశ తెలంగాణ ఉద్యమకారుడు మృతి

పాన్‌గల్, జనవరి16 : మలిదశ తెలంగాణ ఉద్యమంలో క్రీయాశీలకంగా పనిచేసిన ఉద్యమకారుడు నాగేశ్వర్‌నాయుడు(60) మంగళవారం అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న జూపల్లి అరుణ్‌కుమార్ మండలంలోని బండపల్లి గ్రామానికి చేరుకొని మృతుడి కుటుంబాన్ని పరామర్శించారు. మృతుడి కుటుంబాన్ని ఆదుకునేందుకు కృషి చేయనున్నట్లు ఆయన తెలిపారు.

ఇంటింటికీ శ్రీరాముడి అక్షింతలు

కేటీదొడ్డి/పెబ్బేరు/గోపాల్‌పేట/అయిజ, జనవరి 16 : అయోధ్యలో ఈ నెల 22వతేదీన రామాలయం ప్రారంభిస్తున్న నేపథ్యంలో వనపర్తి, జోగుళాంబ గద్వాల జిల్లాల్లో శ్రీరామ జన్మ భూమి తీర్థ క్షేత్రం ద్వారా అక్షింతలు గ్రామాలకు అందజేశారు. కేటీదొడ్డి మండలంలోని గువ్వలదిన్నె గ్రామం సోమవారం జై శ్రీరామ్ నినాదంతో మార్మోగింది. అయోధ్య నుంచి వచ్చిన శ్రీరాముడి అక్షింతలను గ్రామంలో ఇంటింటికీ పంపిణీ చేశారు. ముందుగా అక్షింతలను హనుమాన్ ఆలయంలో పూజలు చేసి గ్రామంలో ఊరేగించారు. భజనలతో ఇంటింటికీ వెళ్లి అక్షింతలను పంపిణీ చేశారు. అలాగే గోపాల్‌పేట మండలంలోని పొల్కెపహాడ్ ఆంజనేయస్వామి ఆలయంలో అయోధ్య నుంచి వచ్చిన అక్షింతలు ఉంచి ప్రత్యేక పూజలు చేశారు. అలాగే పెబ్బేరు మండలంలో కొత్తసూగూరు గ్రామంలోని ఉమా రామలింగేశ్వర స్వామి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఇంటింటికీ అక్షింతలను పంపిణీ చేశారు. అలాగే అయిజ పట్టణంతోపాటు మండలంలోని పలు గ్రామాల్లో ఆలయ కమిటీల ఆధ్వర్యంలో మంగళవారం అయోధ్య రామయ్య అక్షింతలు ఇంటింటికీ పంపిణీ చేశారు. ఆయా కార్యక్రమాలో కార్యక్రమంలో జెడ్పీటీసీ మంద భార్గవి, జెన్‌కో రిటైర్డ్ ఎస్ఈ మంద తిరుపతి రెడ్డి, రైతు బంధు సమితి గ్రామ అధ్యక్షులు శ్రీనివాస్‌రావు, పూజారులు లవకుమార్ ఆచార్యులు, సర్పంచ్ జూదం వెంకటేశ్‌తో పాటు ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

ఖాళీ బ్యాగుల్లో విత్తనాలను నాటాలి

- జెడ్పీ సీఈవో రామ మహేశ్వర్‌రెడ్డి

నర్సరీలోని మొక్కలను పరిశీలిస్తున్న జెడ్పీ సీఈవో

ఖిల్లాఘణపురం, జనవరి 16: గ్రామాల్లో ఏర్పాటు చేసిన నర్సరీల్లో ఉన్న ఖాళీ బ్యాగుల్లో విత్తనాలు నాటి వందశాతం మొలకెత్తే విధంగా చర్యలు చేపట్టాలని జెడ్పీ సీఈవో రామమహేశ్వర్‌రెడ్డి అధికారులకు సూచించారు. మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయం, నర్సరీ, అంగన్‌వాడీ కేంద్రాన్ని మంగళవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నర్సరీల్లో వచ్చే హరిత హారం మొక్కలు నాటే కార్యక్రమం వరకు మొక్కలు సిద్ధం చేసేందుకు చర్యలు చేపట్టాలన్నారు. అందుకు కవర్లలో మట్టి నింపడం, మట్టి నింపిన కవర్లలో విత్తనాలు నాటడం వంటి పనులు త్వరగా పూర్తిచేయాలన్నారు. ఖాళీ ఉన్న మట్టి బ్యాగుల్లో విత్తనాలు నాటి విత్తనాలు మొలకెత్తే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. కార్యాలయంలో అభివృద్ధి పనులు, గ్రామ సభల వివరాలను రికార్డుల్లో నమోదు చేయాలన్నారు. అదేవిధంగా అంగన్‌వాడీ కేంద్రంలో బాలింతలు, గర్భిణులు, చిన్నారుల వివరాలను ఎప్పటికప్పుడు రికార్డుల్లో నమోదు చేసి ఉంచాలన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో విజయ్‌కుమార్ పాల్గొన్నారు.

'మక్తల్ ప్రజలపై చిన్నచూపు చూస్తే సహించం'

అమరచింత, జనవరి 16 : మంత్రి జూపల్లి కృష్ణారావు కేవలం కొల్లాపూర్ నియోజకవర్గ ప్రజల సంక్షేమమే లక్ష్యంగా పని చేస్తూ మక్తల్ నియోజకవర్గ ప్రజలపై చిన్నచూపు చూస్తే సహించేది లేదని బీజేపీ రాష్ట్ర నాయకుడు మేర్వరాజు, కిసాన్ సంఘ్ జిల్లా నాయకులు శ్రీనివాసులుయాదవ్, వెంకటేశ్వర్‌రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం మండలకేంద్రంలోని బీజేపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. జూరాల ప్రాజెక్టులో నీటిమట్టం తగ్గిపోయిన క్రమంలో వేసవిలో ఉమ్మడి జిల్లాల ప్రజల తాగునీటికి ఇబ్బందులు తలెత్తకుండా ప్రభుత్వం, సాగునీటిశాఖ అధికారులు జూరాల ఎడమకాల్వ, భీమా ఫేజ్– 2 కాల్వల నుంచి నందిమల్ల మొదటి అయకట్టుకు సాగునీటిని విడుదుల చేయకుండా క్రాప్‌హాలిడే ప్రకటించారు. అయితే మంత్రిగా ఉన్న జూపల్లి కృష్ణారావు కనీస బాధ్యతను మరిచి రెండురోజుల కిందట వనపర్తి జిల్లాలోని రామన్‌పాడు ప్రాజెక్టు, భీమా ఫేజ్– 2 కాల్వను పరిశీలించి కొల్లాపూర్ నియోజకవర్గంలోని ప్రజలకు మాత్రం చివరి అయకట్టు వరకు సాగునీటిని విడుదల చేయాలని ఆదేశించడం హాస్యాస్పదంగా ఉందన్నారు. ఇప్పుడు అధికారం ఉందని మంత్రి జూపల్లి మక్తల్ నియోజకవర్గ ప్రజలపై సవతి ప్రేమను చూపుతూ ప్రభుత్వ అధికారులపై ఒత్తిడి చేసి తన నియోజకవర్గానికి సాగునీటిని తరలిస్తే బీజేపీ ఆధ్వర్యంలో రైతులతో కలిసి ఆందోళన చేపడుతామని హెచ్చరించారు.

ట్రాక్టర్‌పై నుంచి పడి పారిశుధ్య కార్మికుడి మృతి

మదనాపురం, జనవరి 16 : సంక్రాంతి పండుగ రోజున ట్రాక్టర్ మీద నుంచి కిందపడి పారిశుధ్య కార్మికుడు మృతి చెందిన ఘటన మండలంలోని కొత్తపల్లి గ్రామంలో చోటు చేసుకున్నది. ఎస్సై మురళి కథనం ప్రకారం కొత్తపల్లి గ్రామ పంచాయతీలో పారిశుధ్య కార్మికుడిగా పనిచేస్తున్న తిరుపతయ్య (52) ఈనెల 6 వతేదీన విధుల్లో భాగంగా ట్రాక్టర్‌పై వెళ్తుండగా ప్రమాదవశాత్తుగా కిందపడి గాయాలు కావడంతో అతడిని మహబూబ్‌నగర్ జిల్లా దవాఖానకు తరలించారు. అయితే చికిత్స పొందుతూ మంగళవారం మృతి చెందాడని తెలిపారు. కాగా మృతునికి భార్య సంతోషతో పాటు ఇద్దరు కుమార్తెలు, కుమారుడు ఉన్నాడని ఎస్సై తెలిపారు.

ఉన్నత శిఖరాలను అధిరోహించాలి

కొత్తకోట, జనవరి 16 : విద్యతోనే ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చని అమృత్‌రాజ్ అన్నారు. మంగళవారం పట్టణంలోని అంబేద్కర్ విజ్ఞాన కేంద్రంలో జేఎస్ఆర్ ఫౌండేషన్ స్వచ్ఛంద సేవా సంస్థ ద్వారా 5 తరగతి గురుకుల పాఠశాల ప్రవేశం కోసం 16మంది విద్యార్థులకు స్టడీ మెటీరియల్, నోట్‌బుక్స్, పెన్నులను అందజేశారు. కార్యక్రమంలో ప్రశాంత్, మిషేక్, బోయేజ్, సతీశ్‌రాజ్, అయ్యన్న, సుభాష్, భాస్కర్, కర్ణకుమార్, సతీశ్, కల్యాణ్, అనిల్‌కుమార్ పాల్గొన్నారు.

ఐపీఎల్ విజేత 'ఎంఎం డీజే'

అయిజ, జనవరి 16 : అయిజ ప్రీమియర్ లీగ్ – 8 క్రికెట్ టోర్నీ విజేతగా ఎంఎం డీజే జట్టు నిలిచింది. సోమవారం పట్టణంలోని తిక్క వీరేశ్వరస్వామి ఆలయ ప్రాంగణంలో నిర్వహించిన కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, క్రీడాకారులు పాల్గొన్నారు.

విద్యుదాఘాతంతో విద్యార్థి మృతి

మల్దకల్, జనవరి 16 : విద్యుదాఘాతంతో విద్యార్థి మృతి చెందిన ఘటన సోమవారం మండలంలోని దాసరిపల్లి గ్రామంలో చోటుచేసుకున్నది. సర్పంచ్ భరత్‌రెడ్డి, గ్రామస్తుల కథనం మేరకు గ్రామానికి చెందిన బోయ మల్లేశ్, కిష్టమ్మల కుమారుడు శివ(10) 4వ తరగతి చదువుతున్నాడు. కాగా సంక్రాంతి సెలవులతో గ్రామ సమీపంలోని పొలం వద్ద రేగ